WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguj yothidaily.in
PRGI NO TGTEL/25/A2223

TJ99 అనుక్షణం జనం కోసం NEWS

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 70 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | ఆదివారం19 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు
సెల్ : 97009 59506



## అసత్యం, హింసలే మోదీ ప్రభుత్వానికి మూల సిద్ధాంతాలు

- సోనమ్ వాంగ్‌చుక్‌ను జంతర్ మంతర్ నుంచి తరలించడాన్ని తప్పుబట్టిన రాహుల్ గాంధీ
- విద్యా ఖర్చులు, పేపర్ లీకులు, విద్యార్థుల ఆత్మహత్యలే కీలక సమస్యలని వ్యాఖ్యలు

### నేను ఉన్నంతవరకు మరోసారి

# మీ సర్కారును రానివ్వను



- నిజాం వారసులకే ఇప్పుడు దిక్కులేదు
- అధికారంలోకి వచ్చిన తొలిఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలు ఇచ్చాం
- ఘట్‌కేసర్‌లో అందెశ్రీ స్మృతి వనానికి శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- 16 ఏళ్ల తర్వాత తాము అధికారంలోకి వచ్చాక గ్రూప్-1 నిర్వహించామన్న సీఎం
- అందెశ్రీ సమాధి వద్ద నివాళులు

హైదరాబాద్

మేకతోలు కప్పుకున్న తోడేలు ఇవాళ బయటికొచ్చిందని, మాజీ సీఎం కేసీఆర్ నోటిఫికేషన్లు ఇస్తే, ఈ ప్రభుత్వం ఉద్యోగాలిచ్చిందని చెబుతున్నారని కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగ నియామకాల గురించి ఒక్కరోజైనా బీఆర్ఎస్ పాలకులు ఆలోచించారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిరుద్యోగులను ఎప్పుడైనా మనుషులుగా చూశారా అని నిలదీశారు. 16 ఏళ్ల తర్వాత తాము అధికారంలోకి వచ్చాక, గ్రూప్-1 నిర్వహించామని, బీఆర్ఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తొలిఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని, తల్లిదండ్రుల సాక్షిగా 70 వేల - మిగతా3లో



## సూపర్ ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సన్నద్ధం

- తెలంగాణలో వర్షపాతం, జలవనరులపై ప్రభావం చూపే అవకాశముంది
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి
- తెలంగాణలో వాతావరణ మార్పుల ప్రభావం ఇప్పటికే స్పష్టంగా కనిపిస్తోంది
- నిపుణులు సూచిస్తున్న "సూపర్ ఎల్ నినో" పరిస్థితులను ప్రభుత్వం అత్యంత గంభీరంగా పరిగణిస్తోంది
- వర్షాభావ పరిస్థితులు ఎదురైనా ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నాం

హైదరాబాద్

వాతావరణ మార్పుల కారణంగా నిపుణులు హెచ్చరిస్తున్న "సూపర్ ఎల్ నినో" పరిస్థితులు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో వర్షపాతం, జలవనరులపై ప్రభావం చూపే అవకాశముందని రాష్ట్ర నీటిపా రుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందస్తు కార్యాచరణతో పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని హోటల్ అవాసాలో "సింపోజియం" సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వాతావరణ మార్పులు అంశంపై సదస్సులో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా- మిగతా3లో



## అమెరికా వీసా ఫ్లెక్సిబిలిటీకి చెక్

- తీవ్ర ఆందోళనలో భారత విద్యార్థులు!
- డ్యురేషన్ ఆఫ్ స్టేటస్ విధానం రద్దు చేసిన అమెరికా
- ఎఫ్-1, జె-1, ఐ వీసా హోల్డర్లకు గరిష్ఠంగా నాలుగేళ్ల స్టే పరిమితి
- లక్షలాది భారతీయ విద్యార్థులపై ప్రభావం

## భారత అంతరిక్ష చరిత్రలో నవశకం

- స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ ప్రయోగం విజయవంతం
- భారత్ తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్‌గా రికార్డు సృష్టి
- శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్
- 'ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ ప్రయోగం చారిత్రాత్మకం
- ప్రధాని సందేశంతో పాటు పలు పేలోడ్లను కక్ష్యలోకి మోసుకెళ్లిన 'విక్రమ్-1'





### సోనమ్ వాంగ్‌చుక్‌పై పోలీసుల చర్య

## ప్రజాస్వామ్యానికే మచ్చ

- ప్రొఫెసర్ జి.డి. అగర్వాల్, ఒలంపిక్ రెజ్లర్, రైతులు, ఇలా ఎవరినీ మోదీ సర్కార్ వదిలిపెట్టలేదని ఖర్గే వ్యాఖ్య
- ప్రతి పౌరుడికి తమ గళాన్ని వినిపించే హక్కును రాజ్యాంగం కల్పిస్తోందన్న పవన్ ఖేడా
- వాంగ్‌చుక్ ఘటన దాని మనస్తత్వాన్ని మరోసారి బయటపెట్టింది

# మహిళల మద్దతుతోనే ప్రజా ప్రభుత్వం

- మహిళా పారిశ్రామికవేత్తలకు గుడ్‌న్యూస్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి
- మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు అంశం పరిశీలిసాం
- ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్‌కు శిల్పరామం పక్కన 1000 గజాలు, ఫ్యూచర్ సిటీలో ఎకరం స్థలం
- మహిళా పారిశ్రామిక వేత్తలకు వరాలు
- మహిళా స్వయం సహాయక బృందాలను బలోపేతం చేసేందుకు 22 జిల్లా కేంద్రాల్లో త్వరలోనే ఇందిరా మహిళా శక్తి భవనాలు
- ఇందిరా మహిళా శక్తి భవనాలను శిక్షణ, మార్కెటింగ్, వ్యాపారానికి కేంద్రంగా పనిచేసేలా కార్పొరేట్ హంగులతో నిర్మాణం
- ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్-500 కంపెనీలను తీసుకురావాలన్నది లక్ష్యం



హైదరాబాద్

మహిళా పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలిసామన్నారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో మహిళా పారిశ్రామికవేత్తల పాత్ర కీలకం కానుందని వివరించారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్‌కు శిల్పారామం పక్కన 1000 గజాలు ఫ్యూచర్ సిటీలో, ఎకరం స్థలం కేటాయించనున్నట్లు సీఎం వెల్లడించారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్(ఎఫ్ఎల్‌వో) హైదరాబాద్ విభాగం 25ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో మహిళ - మిగతా3లో

## కాంగ్రెస్‌కు 'డెత్ డిక్లరేషన్' రాయాలి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- 'కాంగ్రెస్ మోసం చేసిన సరూర్‌నగర్‌లోనే 'యువ సంగ్రామ సభ' నిర్వహించాం
- 38 నెలల క్రితం కాంగ్రెస్ మాటలు నమ్మి యువత దగా పడింది
- రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయలేదు
- అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలు కాలేదు.



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలతో యువతను మోసం చేసిందని, ఆ మోసానికి సమాధానం చెప్పే సమయం వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. యువత పిడికిలి బిగిస్తే పీఠాలు కదులుతాయి. కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా డెత్ డిక్లరేషన్ రాయాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. నిరుద్యోగుల సమస్యలు రాహుల్ గాంధీకి - మిగతా3లో



## అమర్‌నాథ్ యాత్ర తాత్కాలికంగా నిలిపివేత

- భక్తులు రావొద్దని అధికారుల సూచన
- ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా తాత్కాలితకంగా నిలిపివేత

## బాణసంచా పరిశ్రమలో పేలుడు

- 9 మంది మృతి- పలువురికి తీవ్రగాయాలు!
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం ప్రకటించిన కేంద్రప్రభుత్వం
- పేలుడులో గాయపడినవారికి రూ.50 వేలు పరిహారం ప్రకటించిన కేంద్రం



# బిహైదరాబాద్‌లో మొక్కలు నాటే కార్యక్రమంతో వన మహోత్సవాన్ని జరుపుకున్న ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్

హైదరాబాద్ జూలై 18 (తెలుగుజ్యోతి ప్రతినిధి)

దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 580కి పైగా ఏయూ ఎస్ఎఫ్‌బీ శాఖలు 5 వేలకుపైగా మొక్కలను నాటాయి. ఈ వన మహోత్సవ ప్రచారంలో భాగంగా 12 వేలకుపైగా సీడ్ భారత్‌లో అతిపెద్ద స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, దశాబ్ద కాలంలో యూనివర్సల్ బ్యాంక్‌గా మారడానికి సూత్రప్రాయంగా ఆమోదం పొందిన తొలి బ్యాంక్ అయిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఏయూ ఎస్ఎఫ్‌బీ) సీఎస్ఆర్ విభాగం 'ఏయూ ఫౌండేషన్', విద్యా మంత్రిత్వ శాఖ చేపట్టిన "ఏక్ పేడ్ మా కే నామ్ 3.0" ప్రచారంలో భాగంగా హైదరాబాద్‌లో మొక్కలు నాటే కార్యక్రమంతో వన మహోత్సవాన్ని జరుపుకుంది. పర్యావరణ సుస్థిరత మరియుసామాజికభాగస్వామ్యం పట్ల ఏయూ ఫౌండేషన్ నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తోంది. ఈ కార్యక్రమంలో ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఇండిపెండెంట్ డైరెక్టర్ ఫణి శంకర్ పాల్గొన్నారు. ఈ ప్రచారంలో భాగంగా, 21 రాష్ట్రాలు మరియు 4 కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న 580కి పైగా ఏయూ ఎస్ఎఫ్‌బీ శాఖలు కలిసి దేశవ్యాప్తంగా పాఠశాలలు మరియు సామాజిక ప్రదేశాలలో 5,000 కంటే ఎక్కువ మొక్కలను నాటాయి. జులై 1, 2026న ప్రారంభమైన ఈ కార్యక్రమం, పర్యావరణ సుస్థిరత పట్ల ఏయూ ఫౌండేషన్ యొక్క నిబద్ధతను చాటిచెబుతోంది. ఇది జులై 31, 2026 వరకు కొనసాగుతుంది. రంగారెడ్డి




జిల్లా, హైదరాబాద్ ఘట్‌కేసర్‌లోని బాసిల్ వుడ్స్ నేచర్ స్కూల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడ డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ మధుసూదన్ నవాంధర్, ప్రిన్సిపల్ రష్మీ జైస్వాల్ మరియు వైస్ ప్రిన్సిపల్ కె. గాయత్రిలతో కూడిన పాఠశాల యాజమాన్యం ఫణి శంకర్‌కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులతో సంభాషణలు, మొక్కల పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమం జరిగాయి. ఇందులో ఫణి శంకర్ విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఇండిపెండెంట్ డైరెక్టర్ ఫణి శంకర్ మాట్లాడుతూ "ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లో పర్యావరణ బాధ్యత చిన్న, అర్థవంతమైన పనులతో మొదలవుతుందని మేం నమ్ముతాము. ఒక చిన్నారి ఇవాళ నాటిన మొక్క రేపటి తరాలకు శాశ్వత వారసత్వంగా మారుతుంది. వన మహోత్సవం మాకు పర్యావరణ భవిష్యత్తు కోసం తోడ్పడే అవకాశాన్ని కల్పిస్తుంది, అయితే సుస్థిరత పట్ల మా నిబద్ధత ఈ సీజన్‌కు మాత్రమే పరిమితం కాదు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో పర్యావరణ అవగాహనను మరియు సామూహిక బాధ్యతను పెంపొందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాం" అని అన్నారు. ఇవాళ బాసిల్ వుడ్స్ నేచర్ స్కూల్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. ప్రతి మొక్క స్వచ్ఛమైన గాలి, పచ్చని పరిసరాలు మరియు సుస్థిర భవిష్యత్తు వైపు వేసే అర్థవంతమైన అడుగు. హైదరాబాద్ బృందం ఈ చొరవకు మద్దతుగా కలిసి రావడం మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల మా నిబద్ధతను ఆచరణలో చూపడం గర్వంగా ఉంది." అని పేర్కొన్నారు. ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల నేతృత్వంలో ఆరు రాష్ట్రాల్లో ఇలాంటి మొక్కలు నాటే కార్యక్రమాలే జరుగుతున్నాయి. ఇవి ఈ ప్రచారం పరిధిని మరింత విస్తృతం చేయడమే కాకుండా, పర్యావరణ బాధ్యత మరియు సుస్థిరమైన సామాజికాభివృద్ధి పట్ల బ్యాంక్ సంస్థాగత నిబద్ధతను బలోపేతం చేస్తున్నాయి.

# శ్వాస పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**కలిసి దివ్యాంగుల హక్కుల చట్టం చట్టం2016 అమలుపై చర్చిస్తున్న విశ్వవిద్యాలయాల దివ్యాంగుల పోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్**

హైదరాబాద్ జూలై 18( తెలుగుజ్యోతి ప్రతినిధి)



హైదరాబాదులో ఫిలింనగర్ లో శ్వాస ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్వాస పుస్తక ఆవిష్కరణకు కార్యక్రమంలో పుస్తక ఆవిష్కరణ చేసిన అనంతరం మారవేణి చంద్రశేఖర్ యాదవ్ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ను కేంద్రం ఏర్పాటు చేసిపదిసంవత్సరాలు పూర్తయిన నేటికీ అందులో ఒక్క అంశం కూడా అమలు కాలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దివ్యాంగుల హక్కుల చట్టాలు అమలు కు కృషి చేయాలని మీ ప్రసంగాలలో అక్కడక్కడ దివ్యాంగుల కోసం సలహాలు సూచనలు ఇచ్చి సమాజంలో గౌరవంగా నిలువాలని ఉపరాష్ట్రపతికి విన్నపం చేయడం జరిగింది. దివ్యాంగుల హక్కుల కోసం ఉద్యమం చేస్తున్న మారవేణి చంద్రశేఖర్ యాదవ్ ను వెంకయ్య నాయుడు అభినందించారు దివ్యాంగులు కూడా సమాన అవకాశాలు రావడానికి దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలుకు కృషి చేస్తాను అని చెప్పడం సంతోషంగా ఉందని మారవేణి చంద్రశేఖర్ యాదవ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ అశోక్ విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దొరపల్లి దానమ్మ ఆంజనేయులు కురుమ తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్ మోడల్ స్కూల్‌లో ఘనంగా 'ఇన్వెస్టిచర్ సెర్మనీ'




తెలుగుజ్యోతి, కొండాపూర్ జులై 18:

కొడాపూర్ లో గౌతమ్ మోడల్ స్కూల్‌లో వార్షిక ఇన్వెస్టిచర్ సెర్మనీ పదవీ స్వీకార మహోత్సవం శనివారం అత్యంత ఘనంగా జరిగింది. నూతనంగా ఎన్నికైన స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులకు పాఠశాల ప్రతినిధులు బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు పాఠశాల విలువలను కాపాడుతూ, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని ప్రమాణ స్వీకారం చేశారు. విద్యార్థులు నిర్వహించిన మార్చ్ పాస్ట్ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ?ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రవంతి మాట్లాడుతూ, ఇన్వెస్టిచర్ సెర్మనీ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను, నమ్మకాన్ని పెంచే ఒక వేదిక అని, భావి భారత పౌరులుగా ఎదగడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. బాధ్యతలతో పాటు జవాబుదారీతనం, సమష్టి కృషి అలవడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ వెంకటనారాయణ, సీఈఓ భరత్ శుభాకాంక్షలు తెలియజేయగా, డీన్ భరద్వాజ్ విద్యార్థులను అభినందించారు. వేడుకలో పాఠశాల ఇన్‌ఛార్జ్‌లు నళిని, షారోన్, మధు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు: బలరామ్ యాదవ్






తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి జూలై 18:

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని శేర్లింగంపల్లి సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించి, స్థానిక ప్రజలతో కలిసి ప్రక్రియను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా బలరామ్ యాదవ్ మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు అయి ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు. పేరు నమోదు కాకపోయిన వారు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, వివరాల్లో ఏవైనా మార్పులు అవసరమైతే వెంటనే సవరించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓటు హక్కును ప్రతి పౌరుడు బాధ్యతగా వినియోగించుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజమోహన్ రావు, నాగరాజ్ యాదవ్, సన్నీ యాదవ్, వెంకటేశ్వర్లు, ప్రేమ్ సాయి, మల్లికార్జున్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబలను పరామర్శించిన - మాజీ స్పీకర్ తమ్మినేని



తెలుగు జ్యోతి న్యూస్ ఆముదాలవలస నియోజకవర్గం :

ఆమదాలవలస నియోజకవర్గనికి సంబంధించి ఆమదాలవలస మండలశీలో శనివారం పలు ఆత్మీయ పరామర్శలలో పాల్గొన్నా మాజీ స్పీకర్ శ్రీకాకుళం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం ఆమదాలవలస మండలం రామచంద్రపురం గ్రామంలో మాజీ సర్పంచ్ చల్లా సింహాచలం అన్నయ్య భార్య శాంతమ్మ కత్యాచార్యుల పేట గ్రామ మాజీ సర్పంచ్ ఎన్ని రామచంద్రయ్య అత్తగారు చీమలవలస గ్రామానికీ చెందిన పైడి లీలావతి అదే గ్రామానికి చెందిన అన్నపు అప్పారావు అదే విధంగా అక్కివరం పంచాయతీ పరిధిలోని గోపినగరశీ గ్రామానికి చెందిన బెండీ వేణుగోపాలం ఇటీవల మృతి చెందారు ఆయా కుటుంబాలను శనివారం తమ్మినేని సీతారాం పరామర్శించారు అనంతరం బాధిత కుటుంబాలను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తమ్మినేని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సబితా ఇంద్రారెడ్డిని చూసి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోందా?..

**అనుమతి ఉన్న సభకు వెళ్లకుండా హౌస్ అరెస్ట్‌పై బీఆర్ఎస్ ఆగ్రహం**

**వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి**

తెలుగు జ్యోతి న్యూస్ హైదరాబాద్:



సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన బీఆర్ఎస్ యువ సంగ్రామ సభకు హాజరుకాకుండా మాజీ మంత్రి, అసెంబ్లీలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. సభ నిర్వహణకు హైకోర్టు అనుమతి ఉన్నప్పటికీ, సభకు వెళ్లకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రతిపక్ష నేతలను అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపుకు పాల్పడుతోందని విమర్శించారు. "సభకు చట్టబద్ధమైన అనుమతి ఉన్నప్పుడు మాజీ మంత్రిని హౌస్ అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమిటి? సబితా ఇంద్రారెడ్డిని చూసి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు భయపడుతున్నారు?" అని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. ప్రతిపక్షాల కార్యక్రమాలను అడ్డుకోవడం కాకుండా ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హౌస్ అరెస్టులు ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని పేర్కొంటూ, ఈ చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు దారితీయగా, దీనిపై ప్రభుత్వ అధికారిక స్పందన రావాల్సి ఉంది.

# ప్రేమ్‌నగర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన కల్వరి టెంపుల్ హాస్పిటల్





తెలుగుజ్యోతి, కొండాపూర్, జూలై 18:

కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్ బి-బ్లాక్ కమిటీ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు సంతోష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కల్వరి టెంపుల్ హాస్పిటల్ సిబ్బంది ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రజలకు రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), హీమోగ్లోబిన్, కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరానికి స్థానిక ప్రజలు విశేషంగా హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య సంక్షేమమే లక్ష్యంగా కల్వరి టెంపుల్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వరి టెంపుల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. రాజేష్, వైద్యులు డా. శిరీషా, డా. వేణుగోపాల్, అడ్మినిస్ట్రేషన్ విభాగం సిబ్బంది శ్రీధర్, రాజశేఖర్, కిరణ్, సందీప్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# శంకుస్థాపనలకు పరిమితం వద్దు ముందు పనులు ప్రారంభించండి



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి శ్రీధర్ బాబు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,శంకుస్థాపనలకు పరిమితం వద్దు ముందు పనులు ప్రారంభించండి సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మైపాల్ కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు!

వికారాబాద్ జిల్లా బ్యూరో వెంకటేష్ చారి

తెలుగు జ్యోతి న్యూస్,



వికారాబాద్ జిల్లాలో రోడ్లు బాగు చేయాలని మదనపల్లి మోత్కుపల్లి కోటపల్లి బంటారం వికారాబాద్ నస్కల్, మేకల గండి జైదిపల్లి రూట్, పిల్లారాశీ, మైలర్ దేవరం పల్లి, కోటిపల్లి, ఎర్రవల్లి రోడ్లు బాగు చేయాలని,
నేడు మదనపల్లి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోళ్ల ఫారం వద్ద రోడ్లపై నిరసన చేయడం జరిగింది
. నేడు మంత్రిల పర్యటన సందర్భంగా సిపిఎం నాయకులను రైతు సంఘం నాయకులను అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాము. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరునేటికీ జిల్లాలో అనేకసార్లు రోడ్ల కోసం వందల కోట్లు వేచించి శంకుస్థాపనలు చేసి గాలికి వదిలేశారు సార్ మంత్రులారా...రోడ్లు బ్రిడ్జిలు నిర్మాణలు పనులు వెంటనే ప్రారంభించాలని రోడ్లు బాగు చేయాలని ప్రభుత్వనికి డిమాండ్ చేస్తూ ధర్నా చేయడం జరిగింది పనులు వెంటనే ప్రారంభించనిచో కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్షలు చేపడుతామని ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది..ఈకార్యక్రమంలో ఆర్ మహిపాల్ సిపిఎం జిల్లా కార్యదర్శి,,రైతు సంఘం అధ్యక్షుడు సుదర్శన్, ఇందురుపాటి గోపాల్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, తేజ బాయ్, డివైఎఫ్ఐ యూత్ జిల్లా కార్యదర్శి సతీష్, రమేష్ లాలయ్య దీపక్ ,ఉప్పరి నర్సింలు, పందు రాములు అనంతయ్య నరసింహులు చంద్రయ్య రాజు అజయ్ ఆయా గ్రామాల ఆటో కార్మికులు రైతులు నాయకులు పాల్గొన్నారు

## చిన్న శ్రీను మాతృమూర్తికి ఘన నివాళి



మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

తెలుగు జ్యోతి న్యూస్ విజయనగరం :

విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాతృమూర్తి మంగళవారం మృతి చెందారు ఆమె మరణం పట్ల మాజీ స్పీకర్ తమ్మినేని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఈ విషాద వార్త తెలియగానే బుధవారం ఉదయం విజయనగరంలో చిన్న శ్రీను నివాసానికి చేరుకొని ఆ మాతృమూర్తి పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రణస్థలం ఎంపీపీ పిన్నింటి సాయికుమార్ జెడ్పిటిసి సీతారాం రాష్ట్ర ఇంటలెక్చువల్ కార్యదర్శి పిల్లల రామకృష్ణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆరోగ్యమే అసలైన సంపద... సమాజ సేవలో ఆదర్శంగా నిలిచిన ఉచిత వైద్య శిబిరం



ఆర్.ఆర్. విద్యాభవన్ పాఠశాలలో మల్లారెడ్డి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహణ -- విద్యార్థులు, స్థానికులకు ఉచిత వైద్య సేవలు, మందుల పంపిణీ

తెలుగు జ్యోతి జూలై 18పాపిరెడ్డి నగర్, వెంకటేశ్వర నగర్ డివిజన్:

ప్రజల ఆరోగ్య పరిరక్షణే నిజమైన సామాజిక సేవ అనే సందేశాన్ని చాటుతూ పాపిరెడ్డి నగర్ బస్తీలోని ఆర్.ఆర్. విద్యాభవన్ పాఠశాలలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మల్లారెడ్డి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరం కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు చేరువ చేయాలనే సేవా సంకల్పానికి నిదర్శనంగా నిలిచింది.ఈ శిబిరాన్ని బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, పాఠశాల నిర్వాహకులు సుబ్రహ్మణ్యం సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి వైద్య బృందం విద్యార్థులు, స్థానిక ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు, సూచనలు అందించింది. చికిత్స అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, "ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో అవసరం. ఇవి ప్రచారం కోసం నిర్వహించే కార్యక్రమాలు కాదు; ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని కాపాడే సామాజిక బాధ్యత. సరైన సమయంలో వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు ముత్యం వెంకటరెడ్డి, బి. ఎల్లారెడ్డి, శ్రీనివాసరావు, డి. తిరుపతిరెడ్డి, లక్ష్మణ్, గోపాల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ శ్రేణుల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ యాప్ కీలక పాత్ర...







సమన్వయకర్త చింతాడ రవికుమార్

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

ఆమదాలవలస నియోజకవర్గంలో వైసిపి కార్యాలయం లో నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో "జగన్ 2.0 సూపర్ యాప్" పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా చింతాడ రవి కుమార్ మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త తప్పనిసరిగా ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాల్సిందిగా పార్టీతో నిరంతరం అనుసంధానమై ఉండాలని పిలుపునిచ్చారు. ఈ యాప్ ద్వారా ప్రతీ కార్యకర్త తన అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తం చేయడంతో పాటు, పార్టీ కార్యకలా పాలకు సంబంధించిన సమాచారం, సమావేశాలు, ముఖ్య ప్రకటనలు, కార్యక్రమాల లైవ్ అప్డేట్ లను ఒకే వేదికపై అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే గ్రామ స్థాయి కార్యకర్త నుంచి రాష్ట్రస్థాయి నాయకత్వం వరకు ప్రతి ఒక్కరూ ఒకే వేదికపై ఉండే అవకాశం ఈ యాప్ ద్వారా కల్పించబడిందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు, కార్యకర్తలు ఎదుర్కొనే ఇబ్బందులు, పార్టీకి సంబంధించిన అంశాలను నేరుగా నాయకత్వానికి తెలియజేసే సౌకర్యం ఇందులో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సరుబుజ్జిలి జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, సరుబుజ్జిలి మండల అధ్యక్షులు భవర మల్లేశ్వరరావు, మున్సిపాలిటీ అధ్యక్షులు పొడుగు శ్రీను, బుర్జ మండల అధ్యక్షులు ఖండాపు గోవిందరావు, రాష్ట్ర ఆర్.టి.ఐ విభాగ కార్యదర్శి బద్రి రామారావు, రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి దుంపల శ్యాం కుమార్, జిల్లా పబ్లిసిటీ విభాగ కార్యదర్శి పొన్నపురెడ్డి తవిటి నాయుడు, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్, రాష్ట్ర వాలంటరీ విభాగ కార్యదర్శి అట్లూరు రవికాంత్, అసెంబ్లీ బూత్ కమిటీ నువ్వే బాగా అధ్యక్షులు రమణమూర్తి, నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు మామిడి కిరణ్ కుమార్, మండల యువజన అధ్యక్షులు మామిడి శ్రీనివాస్, మున్సిపాలిటీ విద్యార్థి విభాగ అధ్యక్షులు సంజయ్, జిల్లా బీసీ విభాగ కార్యదర్శి మజ్జి నర్సింగ రావు, నియోజకవర్గ మున్సిపాలిటీ విభాగ అధ్యక్షులు పొదిలాపు తిరుపతిరావు, మండల పార్టీ కోర్ విభాగ కార్యదర్శి సాకేటి శ్రీనివాసరావు, మండల యువజన విభాగ ఉపాధ్యక్షులు లావేటి శ్రీనివాసరావు, ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

# కొత్తూరు లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి

తెలుగు జ్యోతి న్యూస్

షాద్ నగర్ ప్రతినిధి జులై 18









కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్లో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో ఇన్వెస్టిచర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తూరు మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి నూతనంగా ఎంపికైన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు, సాష్‌లు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా సాహితి రెడ్డి మాట్లాడుతూ నాయకత్వం అనేది హోదా కాదని, బాధ్యత, క్రమశిక్షణ, సేవాభావానికి ప్రతీక అని అన్నారు. విద్యార్థులు తమకు అప్పగించిన బాధ్యతలను నిజాయితీతో నిర్వర్తిస్తూ పాఠశాలకు, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.పాఠశాల డైరెక్టర్ కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యతో పాటు నాయకత్వ నైపుణ్యాలు, విలువలు, సామాజిక బాధ్యతలను అలవర్చుకున్నప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోగలరని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ కె. పార్వతి మాట్లాడుతూ విద్యార్థి నాయకులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపాల్ కె. నిఖిల, ప్రైమరీ అడ్మిన్ దీపా కుమారి మాట్లాడుతూ నాయకత్వం ద్వారా క్రమశిక్షణ, సేవాభావం, జట్టుగా పనిచేసే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# తుర్కం చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమత్ రెడ్డి










**మాది మాటల ప్రభుత్వం కాదు చేతుల ప్రభుత్వమన్నా కొలన్ హనుమంత రెడ్డి**

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 18

నిజాంపేట సర్కిల్ 275 వ డివిజన్ బండారి లేఅవుట్ సమీపాన ఉన్నటువంటి తుర్కం చెరువు ను హైడ్రా ఆధ్వర్యంలో 23 కోట్ల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులను కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ,మాజీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి ,స్థానిక కాంగ్రెస్ అధ్యక్షులు వాసు వరగాని తో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కబ్జాలకు గురి అవుతున్న చెరువులను, పార్కులను ప్రభుత్వ స్థలాలను కాపాడి వాటిని సుందరీకరణ చేసి ప్రజలకు అంకితం చేస్తున్నామని తెలిపారు. చెరువుల సుందరీకరణలో భాగంగా చెరువులకు వాకింగ్ ట్రాక్ నిర్మించి వాటి చుట్టూ పచ్చని చెట్లు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తుందన్నారు. నిజాంపేట సర్కిల్లోని నిజాంపేట్ గ్రామంలో ఉన్న అతిపెద్ద తుర్కం చెరువు హైడ్రా ఆధ్వర్యంలో 23 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. గతంలో ఈ చెరువు నుండి వచ్చిన నీటితో బండారి లేఔట్ దాని కింద ఉన్న లోటట్టు ప్రాంతాలు నీటిలో మునిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అప్పటి ప్రభుత్వం మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఇక్కడి స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అభివృద్ధి చేస్తాం అది చేస్తాం ఇది చేస్తామంటూ కల్లబొల్లి మాటలు చెప్పి ఏమి చేయలేదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో ఇక్కడ జరిగిన నష్టాన్ని గుర్తు పెట్టుకొని ఇప్పుడు వారు ముఖ్యమంత్రి అయిన తర్వాత తుర్కం చెరువు అభివృద్ధి కి 23 కోట్ల రూపాయలు అందజేసి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. మనం చెరువులను కాపాడుకుంటేనే భవిష్యత్తు తరాలకు వనరులు బోర్లలో, నీటి నిలువలు పెరుగుతాయన్నారు . పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో చెరువులు ,గవర్నమెంట్ భూములు , పార్కులు కబ్జాలు, తప్ప అభివృద్ధి జరిగింది ఏమీ లేదన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే మూడుసార్లు గెలిచాను అని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అభివృద్ధి కంటే కబ్జాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడని గత బిఆర్ఎస్ పాలనలో గాజులరామారం సర్వేనెంబర్ 307 లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద సహకారంతో కబ్జాలు జరుగుతే దానిని ఇప్పుడు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో హైడ్ర ఆ స్థలాన్ని కాపాడి దానిని ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో బస్ డిపో ఏర్పాటు చేయడానికి 100 ఎకరాల స్థలాన్ని మంజూరు చేశారని ప్రభుత్వ స్థలాలను కాపాడడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు. గత పాలకులు పాలనను గాలికి వదిలేసి కేవలం వారి జీవులలో నింపుకున్నారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నిరంతరం ప్రజల కోసం కష్టపడుతున్నారని వారు కష్టమైన ప్రజల కోసం చెరువులను పార్కులను ప్రభుత్వ భూములను హైడ్రా అనే ఒక సంస్థను తీసుకొని వచ్చి వారు కాపాడాలని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మరల అధికారంలోకి వస్తే హైడ్రా అనే సంస్థను తీసివేస్తామని చెబుతున్నారు. ఎందుకంటే హైడ్రా అనేది ఉంటే వారి కబ్జాలకు అడ్డు వస్తుందని వారి ఆలోచన. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు యువత గుర్తుకు రాలేదు కానీ ఇప్పుడు మాత్రం యువత కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటపాటి మురళి, ప్రగతి నగర అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతి రెడ్డి), జిల్లా ప్రధాన కార్యదర్శి రావూరు మల్లేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, టేకుల ప్రవీణ్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, మహిళా సీనియర్ నాయకురాలు రఫియా బేగం, ఇందిరా కడియాల, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళల నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బీవీబీపీఎస్, బీహెచ్ఈఎల్‌లో 49వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



తెలుగు జ్యోతి జూలై 18 బిహెచయిల్ యిహైదరాబాద్:

భారతీయ విద్యాభవన్ పబ్లిక్ స్కూల్ (BVBPS), బీహెచ్ఈఎల్ తన 49వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకలు పాఠశాల గొప్ప వారసత్వాన్ని, విలువలతో కూడిన విద్య, సమగ్ర వ్యక్తిత్వ వికాసం, విద్యా ప్రావీణ్యానికి అంకితభావాన్ని ప్రతిబింబించాయి. వేడుకల్లో భాగంగా వన మహోత్సవం నిర్వహించి, పాఠశాల ప్రిన్సిపాల్, పూర్వ విద్యార్థులు, సీనియర్ అధ్యాపకులు కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధిపై పాఠశాల నిబద్ధతను చాటడమే కాకుండా, ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని అందించింది. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు నృత్యాలు, సంగీత ప్రదర్శనల ద్వారా భారతీయ విద్యాభవన్ విలువలైన క్రమశిక్షణ, దేశభక్తి, ఐక్యత, పరస్పర గౌరవం, సేవాభావం, భారతీయ సంస్కృతి పరిరక్షణ వంటి అంశాలను ప్రతిబింబించారు. విద్యా ప్రావీణ్యంతో పాటు సద్గుణాల పెంపొందింపే భవన్స్ విద్యా విధానం అనే విషయాన్ని ప్రతి ప్రదర్శన స్పష్టం చేసింది. ఈ సందర్భంగా 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమావేశం (ూశ్రీబఎఅఱ వీవవ్) కూడా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులు, స్నేహితులతో ఆప్యాయంగా కలుసుకున్నారు. తమ విజయాలకు పునాది వేసిన విద్యాసంస్థతో ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. దాదాపు ఐదు దశాబ్దాల విజయవంతమైన ప్రస్థానానికి గుర్తుగా నిర్వహించిన ఈ 49వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, శ్రేయోభిలాషులు కలిసి భారతీయ విద్యాభవన్ ఆశయాలను నిలబెట్టుకుంటూ అన్ని రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు

# వెంకమ్మగూడ ఆశ వర్కర్ ఉప్పు జయమ్మకు ఉత్తమ అవార్డు సన్మానించిన క్రాంతి పొదుపు సంఘం పాలకవర్గం

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 18

నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామానికి చెందిన ఆశ వర్కర్ జయమ్మ ఉత్తమ ఆశ వర్కర్ అవార్డు అందుకోవడం పట్ల గ్రామంలో హర్షాతిరేకం వ్యక్తమైంది. ఈ సందర్భంగా క్రాంతి పొదుపు సంఘం అధ్యక్షుడు బుయ్యని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జయమ్మను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో జయమ్మ చూపిన నిబద్ధత, సేవా భావానికి గుర్తింపుగానే ఈ అవార్డు లభించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రాంతి పొదుపు సంఘం మాజీ అధ్యక్షుడు బండ కుమార్, ఉపాధ్యక్షుడు దండు మల్లేష్, కార్యదర్శులు మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్, వడ్డే రవి, సలహా కార్యదర్శి చేగు సువర్ణ, పాలకవర్గ సభ్యుడు గొల్లపల్లి విజయ్, గొల్లపల్లి శివరాజ్ తదితరులు పాల్గొని జయమ్మను అభినందించారు.



## నిరుద్యోగులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. యువతకు అండగా బీఆర్ఎస్ యువ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్





తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 18

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, నిరుద్యోగ యువతను విస్మరించిందని చేగూరు గ్రామ యువ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామం నుంచి బంటారం మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, యువకులు శనివారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా బంటారం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. యువత ఆశలను వమ్ము చేసిన ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో ఓటుతో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని, యువత సంక్షేమం కోసం బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోనే రాష్ట్ర యువతకు మంచి భవిష్యత్ సాధ్యమవుతుందని, మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రతి యువకుడు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేగూర్ వార్డ్ సభ్యులు పబ్బే శేఖర్, దీ=ూ గ్రామ అధ్యక్షుడు తుగ్గుడం రవి , టిఆర్ఎస్ నాయకులు నందిగామ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్రోళ్ల నరసింహ, టిఆర్ఎస్ నాయకులు ఎన్ జంగయ్య, మామిళ్ల హనుమంతు, వడ్డే శ్రీను, గారెల రాజశేఖర్, గోస్ట్ రవి, శ్రీనివాస్ యాదవ్, మరికల్ కార్తీక్ గౌడ్, ఎర్రోళ్ల ప్రశాంత్, మల్లాపురం విజయ్, మారేపల్లి వెంకట్, గోస్తి శివ, వెంకట్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో జోరుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు ఒకే రోజులో వంద మందికి పైగా సభ్యుల నమోదు



హైదరాబాద్ జిల్లా చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఎంసీ సభ్యుడు మామిడి భీమిరెడ్డి

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 18

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పిలుపు మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేపట్టిన లక్ష సభ్యత్వ నమోదు కార్యక్రమానికి షాద్‌నగర్ పట్టణంలో విశేష స్పందన లభిస్తోంది. హైదరాబాద్ జిల్లా చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఎంసీ సభ్యుడు మామిడి భీమిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. షాద్‌నగర్‌లోని భవాని ఐ కేర్ సెంటర్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సభ్యత్వ నమోదు శిబిరంలో ఒకే రోజులో వంద మందికి పైగా నూతన సభ్యులు నమోదు కావడం విశేషం. సేవా కార్యక్రమాల పట్ల ప్రజల్లో పెరుగుతున్న చైతన్యానికి ఇది నిదర్శనమని మామిడి భీమిరెడ్డి తెలిపారు. రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించేందుకు అన్ని వర్గాల ప్రజలు సభ్యత్వం పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా మాజీ ఎంసీ సభ్యులు డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, గోవా ఆంజనేయులు, మామిడి దామోదర్ రెడ్డి సమన్వయంతో నిర్వహించారు. లయన్ డాక్టర్ రెడ్యానాయక్, ల్యాబ్ టెక్నీషియన్ రాజశేఖర్, సందీప్ తదితరులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేశారు. అదేవిధంగా షాద్‌నగర్‌లోని చైతన్య పాలీక్లినిక్ అండ్ డెంటల్ హాస్పిటల్లో కూడా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతోంది. సేవాభావం కలిగిన ప్రతి ఒక్కరూ సభ్యత్వం పొందుతూ మానవతా కార్యక్రమాలకు తోడ్పడాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని విజయవంతం చేయడంలో షాద్‌నగర్ ప్రజలు చురుకుగా భాగస్వామ్యం కావడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఒక్కరోజులో వంద మందికి పైగా సభ్యులు నమోదు కావడం షాద్‌నగర్‌లో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలపై ప్రజల ఆసక్తిని ప్రతిబింబిస్తోందన్నారు.

## విక్రమ్-1 టెస్ట్ ఫ్లైట్-1 విజయం భారత అంతరిక్ష రంగ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టం

**హైదరాబాద్ :** పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన ఆర్బిటల్-క్లాస్ ప్రయోగ వాహనం విక్రమ్-1ను విజయవంతంగా పరీక్షించిన స్కైరూట్ ఏరోస్పేస్కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మిషన్ ఆగమన్లో భాగంగా నిర్వహించిన విక్రమ్-1 టెస్ట్ ఫ్లైట్-1 విజయం భారత అంతరిక్ష రంగ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టమని, తెలంగాణకు గర్వకారణమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్కు చెందిన స్పేస్-టెక్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ సాధించిన ఈ విజయం దేశం

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమానికి కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,చేశారు.










**జేపీసీ అధ్యక్షుడు అబంటి ప్రభాకర్, మద్దతు**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 18**

కొత్తూరు మండలం పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు సంబంధించిన జీవో 641ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కొనసాగుతున్న ప్రజా ఉద్యమానికి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తన పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రజల ఆరోగ్యం, రైతుల భవిష్యత్తు, పర్యావరణ పరిరక్షణ కోసం సాగుతున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల అభిప్రాయాలను పక్కనపెట్టి ప్రభుత్వ నిర్ణయాలు తీసుకోవడం సమంజసం కాదని, ప్రజల మనోభావాలను గౌరవించి జీవో 641ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.జేపీసీ అధ్యక్షుడు అబంటి ప్రభాకర్, కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, ఇచ్చిన "ఛలో కలెక్టరేట్" పిలుపునకు సంఘీభావంగా కొత్తూరు మండలంలోని జేపీ దర్గా వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యమకారులు, రైతులు, మహిళలు, యువతతో కలిసి ధర్నాలో కూర్చొని నినాదాలు చేశారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల సిద్దాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల జీవన విధానం తీవ్రంగా దెబ్బతింటుందని, భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, వ్యవసాయ భూములు నష్టపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్యం కంటే ఏ అభివృద్ధి ప్రాజెక్టు గొప్పది కాదని ఆయన పేర్కొన్నారు. గ్రామాల మధ్యలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని, రైతులు సాగు భూములను కోల్పోయే పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. ప్రజల అభ్యంతరాలను పట్టించుకోకుండా ప్రభుత్వం ముందుకు వెళ్లడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.అనంతరం కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపిస్తూ, కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ కొత్తూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆయనకు సంఘీభావం తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న నాయకులను, ఉద్యమకారులను అరెస్టు చేయడం ద్వారా ఉద్యమాన్ని అణచివేయాలని ప్రయత్నించడం తగదని అన్నారు. ప్రజల గొంతును అరెస్టులతో అణచివేయలేరని, ప్రజల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వినాల్సిందేనని స్పష్టం చేశారు.

సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమం ఏ ఒక్క రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, ఇది ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడుకునే ఉద్యమమని ఆయన పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు ఒకే వేదికపైకి వచ్చి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తుండటం అభినందనీయమన్నారు. జీవో 641 పూర్తిగా రద్దు అయ్యే వరకు ఉద్యమం ఆగదని, అవసరమైతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా తీసుకునే నిర్ణయాలు ఎప్పటికీ నిలవవని, ప్రజల ఐక్యత ముందు ఎలాంటి నిర్ణయమైనా వెనక్కి తగ్గాల్సిందేనని శివశంకర్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల ఆందోళనలను పరిష్కరించాలని, సిద్దాపూర్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ప్రజల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో తాను ఎల్లప్పుడూ ముందుండి అండగా ఉంటానని, అవసరమైతే మరిన్ని ఉద్యమాల్లో కూడా పాల్గొంటానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను పూర్తిగా విరమించుకునే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ప్రజల హక్కులను కాపాడే ఈ ఉద్యమంలో ప్రతి గ్రామం నుంచి మరింత మంది పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రజల అభ్యర్థనలను వెంటనే పరిగణనలోకి తీసుకొని జీవో 641ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్, సర్పంచులు బాసు నాయక్, గోవిందు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవీన్ చారి, నందిగామ మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు జంగా నర్సింహా, కొత్తూరు మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర విరామోని హేమ దేవీందర్,ఇన్ముల్ నర్వ ఉపసర్పంచ్ సిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ శివ లింగం నాయక్, చేగూర్ మాజీ వార్డు సభ్యుడు పబ్బే శ్రీశైలం, మైనార్టీ నాయకుడు రషీద్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, రైతులు, మహిళలు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. మరియు షాద్నగర్ డిసిపి శిరీష సమక్షంలో భారీ బందోబస్తు ఏసిపి సీఐ నరసయ్య, నిర్వహించారు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి జోక్యంతో నందిగామ పోలీస్ స్టేషన్ నుంచి కార్తీక్ రెడ్డి, రైతుల విడుదల




**షాద్ నగర్, జులై 18 (తెలుగు జ్యోతి న్యూస్):**

శంషాబాద్ మండలం బహుదూర్‌గూడ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన భూసేకరణకు వ్యతిరేకంగా రైతులు నిర్వహించిన నిరసనకు మద్దతుగా వెళ్లిన రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, పలువురు రైతులను పోలీసులు అదుపులోకి తీసుకుని నందిగామ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. కార్తీక్ రెడ్డి, రైతులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం పోలీసు అధికారులతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చర్చలు జరిపి, నిరసనకారులపై ఎలాంటి కేసులు నమోదు చేయకుండా విడుదల చేయాలని కోరారు. దీంతో పోలీసులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, రైతులను బేషరతుగా విడుదల చేశారు.ఈ సందర్భంగా రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీసులకు కొత్త సారథి.. సీఐగా జి. ప్రశాంత్ బాధ్యతలు

**శాంతిభద్రతలకు తొలి ప్రాధాన్యం**

**-- ప్రజల సహకారంతో సమర్థవంతమైన పోలీసింగ్‌కు కట్టుబడి ఉంటాం :**

**సీఐ జి. ప్రశాంత్**




**తెలుగుజ్యోతి**

**హైదరాబాద్, జులై 18:**

బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు కొత్తగా నియమితులైన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) జి. ప్రశాంత్ శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఆయనకు అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశమై స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితి, పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజలకు అందుతున్న పోలీసు సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఇంతకుముందు జి. ప్రశాంత్ నారాయణపేట్ జిల్లాలో వివిధ హోదాల్లో సేవలందించడంతో పాటు గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో)గా విధులు నిర్వహించారు. క్రమశిక్షణ, ప్రజలతో స్నేహపూర్వక వ్యవహారం, సమర్థవంతమైన విధి నిర్వహణతో మంచి గుర్తింపు పొందిన ఆయనను ఇటీవల జరిగిన పోలీసు అధికారుల బదిలీల్లో భాగంగా బాలానగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు.ఈ సందర్భంగా సీఐ జి. ప్రశాంత్ మాట్లాడుతూ, బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, రౌడీషీటర్లు, గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, ఆస్తి నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌ను అమలు చేయడమే తమ లక్ష్యమని ఆయన చెప్పారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని సమస్యను సానుకూలంగా స్వీకరించి, చట్టపరమైన పరిధిలో వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ స్టేషన్ ప్రజలకు న్యాయం జరిగే వేదికగా ఉండాలని, ప్రజల్లో పోలీసులపై మరింత విశ్వాసం పెంచేలా పనిచేస్తామని అన్నారు.నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని సీఐ జి. ప్రశాంత్ పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలు లేదా ఇతర సమస్యలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, ప్రజల సహకారంతో బాలానగర్‌ను మరింత సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నేరాల నియంత్రణకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాత్రి గస్తీని బలోపేతం చేయడం, ప్రజలతో మమేకమయ్యే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం ద్వారా పోలీసు సేవలను మరింత చేరువ చేస్తామని వెల్లడించారు.ప్రజలు పోలీసులకు సహకరించి చట్టాన్ని గౌరవించాలని, ఏవైనా అత్యవసర పరిస్థితులు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలని సీఐ జి. ప్రశాంత్ విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో బాలానగర్‌లో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేసి, నేరరహిత వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# మియాపూర్ నూతన సీఐ, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌కు గిరిజన సంక్షేమ సంఘం ఘన సత్కారం

**తెలుగుజ్యోతి మియాపూర్ , జూలై 18:**

మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ఆర్. జయరామ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ విజయ్ నాయక్‌ను గిరిజన సంక్షేమ సంఘం నడిగడ్డ తాండ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో వారు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నడిగడ్డ తాండ



కమిటీ అధ్యక్షులు సభవత్ హన్మ నాయక్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, అధ్యక్షులు రెడ్యా నాయక్, ఉపాధ్యక్షులు నాయిని రత్న కుమార్,



కోశాధికారులు ఎన్. దేవా నాయక్, మాదిలేటి, కమిటీ సభ్యులు తిరుపతి రాథోడ్, వడ్యా క్రిష్ణ నాయక్, అంగోత్ మోతిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జగన్నాథుని రథయాత్ర





నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 18

నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ సాయి కృష్ణ కాలనీ నుండి ఎన్నారై కాలనీ గణపతి ఆలయం మీదగా వాసవి కాలనీ హనుమాన్ గుడి వరకు బంజారా హిల్స్ ఇస్కాన్ ఆలయం సౌజన్యంతో జగన్నాథ్ రథయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ రథయాత్ర కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి రథం ముందు బంగారు చీపిరితో శుభ్రపరచి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి నగర్ లో ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్రలో నేను భాగం పంచుకోవడం పూర్వజన్మ సుకృతమని ఆ దేవుడి ఆశీస్సు లతో ఇంత మంచి అవకాశం నాకు లభించింది అన్నారు. ప్రజలందరికీ జగన్మాత స్వామి ఆశీస్సులు ఉండాలన్నారు. జగన్నాథం రథయాత్రలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి రతాన్ని లాగుతూ స్వామి ముందర మహిళలు, చిన్నారులు కోలాటాలు ఎంతో అలరించాయి. జై జగన్నాథ స్వామి అనుకుంటూ ముందుకు రథన్ని లాగారు. అనంతరం వాసవి కాలనీ అభయాంజనేయ స్వామి ఆలయం దగ్గర అన్న ప్రసాదాన్ని అందజేశారు. ద అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ వారు జగన్నాథ రథయాత్ర మా కాలనీలో ముగించి ఇక్కడ అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా శుభ సూచకమన్నారు. మాట్లాడుతూ ఈరోజు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చెట్ల దివాకర్ ఎన్ఎంసి మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ప్రగతి నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాతిరెడ్డి) , బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కులం జీవన్ రెడ్డి, బందారి లేఅవుట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరగాని వాసు వాసవి లేఅవుట్ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు మేడా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా పరిశ్రమలో పేలుడు

గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రామోల్ ప్రాంతంలోని ఆర్ఏఎఫ్ (ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్) శిబిరం వెనుక మెహమద్‌పురాలో నడుస్తున్న అక్రమ బాణాసంచా ఫ్యాక్టరీలో మంటలు చెలరేగడంతో 9 మంది మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి, గుజరాత్ సీఎం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, శనివారం మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో ఫ్యాక్టరీ లోపల భారీ శబ్దంతో పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. పేలుడు సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదం జరిగిన వెంటనే సమీపంలోని వస్త్రాల్ ఆర్ఏఎఫ్ శిబిరానికి చెందిన జవాన్లు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక పోలీసులు, అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అగ్నిమాపక సిబ్బంది కూడా వెంటనే చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే ప్రమాద జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో 12 నుంచి 15 మంది పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రులకు తరలించారు. గాయపడ్డ వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. గాయపడిన వారిలో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులతో పాటు చిన్నారులు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధితుల పూర్తి వివరాలు, వారి కుటుంబ సభ్యుల సమాచారం సేకరించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

**లైసెన్స్ రద్దయినా కొనసాగిన ఫ్యాక్టరీ**

సెక్టార్-2 జాయింట్ పోలీస్ కమిషనర్ జయపాల్ సింగ్ రాథోడ్ తెలిపిన వివరాల ప్రకారం, మెహుల్ దోడియా అనే వ్యక్తి ఈ బాణాసంచా ఫ్యాక్టరీని నిర్వహిస్తున్నాడు. గతంలోనే అతని లైసెన్స్ రద్దు అయినప్పటికీ అక్రమంగా ఫ్యాక్టరీ కొనసాగుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనపై రామోల్ పోలీస్ స్టేషన్‌లో హత్యతో పాటు పేలుడు పదార్థాల చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు. ఫ్యాక్టరీ నిర్వాహకుడు మెహుల్ దోడియాతో పాటు మరో ముగ్గురు నుంచి నలుగురిని నిందితులుగా చేర్చారు.

**ప్రధాని, సీఎం దిగ్భ్రాంతి**

ఈ దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాని జాతీయ సహాయ నిధి నుంచి రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గుజరాత్ ముఖ్యమంత్రి కూడా ఈ ఘటనపై సంతాపం వ్యక్తం చేస్తూ, బాధితులకు అవసరమైన అన్ని వైద్య, సహాయక చర్యలు అందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించారు. ప్రస్తుతం అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**పాఠశాల వ్యాన్‌ను ఢీకొట్టిన రైలు**

జులై 17న బంగాల్?లో ఓ ప్రమాదం జరిగింది. లెవల్ క్రాసింగ్ వద్ద గేట్‌మెన్ నిర్లక్ష్యం కారణంగా స్కూల్ వ్యాన్?ను రైలు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారు సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. వ్యాన్ నుజ్జునుజ్జయింది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల గేటు మూసుకోకపోవడం, ఈ విషయాన్ని అక్కడి గేట్‌మెన్ గమనించకపోవడంతో లోకల్ రైల్ వేగంగా వచ్చి ఢీకొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాద సమయంలో వ్యాన్?లో 13 మంది విద్యార్థులు ఉన్నారు. హౌరా డివిజన్‌లోని అజిమ్‌గంజ్-కట్వా సెక్షన్‌లో ఉన్న గోవింద్‌పుర్ రైల్వే గేటు వద్ద ఉదయం 7 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది.

## భారత అంతరిక్ష చరిత్రలో నవశకం..

భారత అంతరిక్ష రంగంలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశీయ ప్రైవేట్ స్పేస్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్, పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'విక్రమ్-1' ఆర్బిటాల్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో వాణిజ్యపరంగా సొంతంగా ఆర్బిటాల్ రాకెట్లను అభివృద్ధి చేసి, ప్రయోగించిన అతికొన్ని దేశాల సరసన భారత్ నిలిచింది. 'మిషన్ ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ ప్రయోగం భారత ప్రైవేట్ అంతరిక్ష పరిశ్రమ రాకను సూచిస్తుంది. తొలుత ఒక అంతర్గత సాంకేతిక సమస్య కారణంగా కొద్దిసేపు నిలిపివేసినా, ఆ తర్వాత రాకెట్ ప్రణాళిక ప్రకారమే నిప్పులు చిమ్ముతూ ఆకాశంలోకి దూసుకెళ్లింది. రాకెట్‌కు సంబంధించిన నాలుగు దశలు అనుకున్నట్టుగానే పనిచేయడమే కాకుండా ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టే ప్రక్రియ కూడా తొలి ప్రయత్నంలోనే విజయవంతమైంది. ఈ చారిత్రక విజయం స్కైరూట్ బృందంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

**'విక్రమ్-1' ప్రత్యేకతలు**

దాదాపు ఏడు అంతస్తుల ఎత్తు ఉండే విక్రమ్-1 రాకెట్‌ను పూర్తిగా కార్బన్ కాంపోజిట్ మెటీరియల్‌తో నిర్మించారు. ఇది 350 కిలోల బరువున్న పేలోడ్లను భూమికి సమీపంలోని కక్ష్య (లో ఎర్త్ ఆర్బిట్)లోకి మోసుకెళ్లగలదు. ఈ రాకెట్‌లో ఉపయోగించిన ప్రొపల్షన్ సిస్టమ్స్, అధునాతన 3డి-ప్రింటెడ్ ఇంజన్లు, హై-పెర్ఫార్మెన్స్ సాలిడ్ రాకెట్ మోటార్లు వంటి కీలక భాగాలన్నింటినీ స్కైరూట్ సంస్థే స్వయంగా అభివృద్ధి చేసింది.

ఈ తొలి ప్రయోగంలో గ్రాహ్ స్పేస్, కాస్మోసర్ఫ్, డీక్యూబ్డ్ వంటి సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమాన్‌స్ట్రేషన్ పేలోడ్లతో పాటు, స్కైరూట్‌కు చెందిన 'స్కోప్' ప్రయోగాన్ని కూడా పంపించారు. వీటితో పాటు కొన్ని ప్రత్యేకమైన వస్తువులను కూడా అంతరిక్షంలోకి పంపారు. వాటిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వదస్తూరితో రాసిన 'వందేమాతరం' పోస్ట్‌కార్డ్, ఇస్రో ప్రస్తుత, మాజీ ఛైర్మన్లు, భారత వ్యోమగాములు, స్కైరూట్ ఉద్యోగులు, పెట్టుబడిదారులు రాసిన సందేశాలు ఉన్నాయి. ఈ విజయం కేవలం రాకెట్ పనితీరును నిర్ధారించడానికే పరిమితం కాదు. అంతరిక్ష రంగంలో ఇస్రోతో పాటు ప్రైవేట్ సంస్థలకు కూడా తలుపులు తెరుస్తూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలకు ఇది ఒక పెద్ద విజయంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రయోగం ద్వారా లభించిన కీలకమైన ఇంజినీరింగ్ డేటా, భవిష్యత్తులో విక్రమ్ సిరీస్ రాకెట్లను మరింత మెరుగుపరచడానికి, క్రమం తప్పకుండా వాణిజ్య ప్రయోగాలు చేపట్టడానికి స్కైరూట్‌కు సహాయపడుతుంది.

ఇస్రో మాజీ శాస్త్రవేత్తలైన పవన్ కుమార్ చందన, నాగ భరత్ డాకా 2018లో స్కైరూట్ ఏరోస్పేస్‌ను స్థాపించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న చిన్న ఉపగ్రహాల మార్కెట్‌కు తక్కువ ఖర్చుతో, నమ్మకమైన సేవలు అందించడమే లక్ష్యంగా వారు ఈ సంస్థను ప్రారంభించారు.

## ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ఓటర్లకు ఫారమ్‌ల పంపిణీ చేసిన గంటా శివారెడ్డి



తెలుగు జ్యోతి న్యూస్ గాజులరామారం, జూలై 18

భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా గాజులరామారం పరిధిలో ఓటర్లకు ఫారమ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంటా శివారెడ్డి పాల్గొని ఓటర్లకు ఫారమ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంటా శివారెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ప్రతి ఓటరు అవసరమైన ఫారమ్‌లను సక్రమంగా నింపి, సంబంధిత ధ్రువపత్రాలతో పాటు నిర్ణీత గడువులోగా బూత్ లెవల్ అధికారి కి సమర్పించాలని సూచించారు. కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలనుకునే వారు, పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు, సవరణలు అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు అయ్యేలా చూసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. ప్రజలు ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సునీల్, రవికుమార్, సత్యనారాయణ, రమేష్ రాజు, బూత్ లెవల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మీర డి ఆంజనేయులు, తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిక.




కాండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న.

తెలుగు జ్యోతి న్యూస్ కొండాపూర్ జూలై 18 సంగారెడ్డి ప్రతినిధి.

కొండాపూర్ మండలం, మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎన్ అంజనేయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ కేంద్ర కార్యాలయంలో, రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు రవీందర్ నాయక్ ల ఆధ్వర్యంలో, తెలంగాణ రాజ్య అధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ ,వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్ అంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆశయాలు ,సిద్ధాంతాలు నచ్చి వారి సిద్ధాంతాలకు నచ్చి తీన్మార్ మల్లన్న స్థాపించిన రాజ్యాధికార పార్టీలో చేరుతున్నానన్నారు. నేను అహర్నిశలు పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎన్ ఆంజనేయులు తో పాటు, సుధాకర్ ముత్యాలు ఎండి అజి నరేష్ సెడ్రేక్ తదితరులు పార్టీలో చేరారు.

## ఆల్ ఇండియా బార్ పరీక్షలో తిమ్మాపూర్ యువకుడు ప్రణవ్ గౌడ్ ఘన విజయం

తెలుగు జ్యోతి న్యూస్‌షాద్ నగర్ ప్రతినిధి జులై 18



దేశవ్యాప్తంగా న్యాయవాద వృత్తిలో ప్రవేశానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ ఫలితాల్లో కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన అమడాపురం ప్రణవ్ గౌడ్ ఘన విజయం సాధించారు. మాజీ ఎంపీటీసీ అమడాపురం నరసింహ గౌడ్ కుమారుడైన ప్రణవ్ గౌడ్ తొలి ప్రయత్నంలోనే పరీక్షలో ఉత్తీర్ణత సాధించి కుటుంబ సభ్యులతో పాటు గ్రామానికి గర్వకారణంగా నిలిచారు.న్యాయ విద్యను పూర్తి చేసిన అనంతరం కఠినమైన ఆల్ ఇండియా బార్ పరీక్షలో విజయాన్ని అందుకోవడం ఆయన పట్టుదల, కృషి, లక్ష్యసాధనకు నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రవీణ్ గౌడ్ సాధించిన ఈ విజయం తిమ్మాపూర్ గ్రామ యువతకుస్ఫూర్తిదాయకమని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే నిరంతర శ్రమ, అంకితభావం అవసరమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఈ విజయంతో తిమ్మాపూర్ గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు ప్రణవ్ గౌడ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో న్యాయవాద వృత్తిలో విశిష్ట సేవలు అందిస్తూ మరెన్నో విజయాలను అందుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందరూ అభిలషించారు.

## డాక్టరేట్ అవార్డు గ్రహీత,డీ ప్రేమానందం ను సత్కరించిన జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు.

**బి, విజయ్ కుమార్ ,(రెవరెండ్) పాస్టర్ పాస్టర్ ఫెలోషిప్ జిల్లా ప్రధాన కార్యదర్శి.**
**టి ,ప్రవీణ్ డైరెక్టర్ బిసి స్టడీస్ సర్కిల్ సంగారెడ్డి.**
**జె ,సామెల్ క్రీస్తు సంఘం సంగారెడ్డి జిల్లా పాస్టర్ నాయకులు**
**డాక్టర్ ప్రేమానందం ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు**

తెలుగు జ్యోతి న్యూస్ జులై 18 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.




సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో ఈరోజు సమావేశమైన సంగారెడ్డి జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి బి విజయ్ కుమార్ పాస్టర్ , బి సంతోష విజయకుమార్ వారి ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత ప్రేమానందం ను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి ప్రవీణ్( డైరెక్టర్ ఆఫ్ బీసీ స్టడీ సర్కిల్ సంగారెడ్డి), జె సామెల్ క్రీస్తు సంఘం సంగారెడ్డి జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు, మరియు, ఆర్ కృష్ణమోహన్ దళిత బహుజన జిల్లా నాయకులు , బి రాములు దళిత బహుజన జిల్లా నాయకులు, పి రాజు, కాంతారావు, ఎం మల్లేశం, వంశీ ,విశాల్, బి సాలోమోన్ తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఆశీర్వదించి సత్కరించి, శు భాకాంక్షలు తెలియజేసినారు. డాక్టర్ డి ప్రేమానందం మాట్లాడుతూ నాకు ఈమధ్య డాక్టరేట్ అవార్డు వచ్చిన సందర్భంగా సంగారెడ్డిలో సమావేశమై పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాస్టర్ బి విజయకుమార్ ఆధ్వర్యంలో నన్ను సన్మానించి శు భాకాంక్షలు తెలియజేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు చింత సాయినాథ్ ఆధ్వర్యంలో చలో సరూర్ నగర్..



తెలుగు జ్యోతి న్యూస్ 18 జూలై సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి నియోజకవర్గం శాసనసభ్యులు చింతా ప్రభాకర్ వారి తనయుడు చింతా సాయినాథ్ బి.ఆర్.ఎస్ యువ నాయకులు వారి ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలతో కలిసి సరూర్ నగర్ హైదరాబాద్ లో నిర్వహిస్తున్న కే టి ఆర్ యువ సంగ్రామ సభ సమావేశానికి అత్యధిక సంఖ్యలో బయలుదేరిన బి.ఆర్.ఎస్ సంగారెడ్డి నియోజకవర్గం యువ నాయకులు, విద్యార్థి వి భాగం నియోజకవర్గం అధ్యక్షులు పెద్ద గొల్ల శ్రీహరి మరియు కౌన్సిలర్ కొత్త గొల్ల సోమశేఖర్, అక్షయ్ గౌడ్, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డైరెక్టర్ నగేష్ కురుమ, చిరంజీవి బాబూజీ, పాండు నాయక్, నవీన్, ఆరట్ల సాయికుమార్, కొత్తగొల్ల గోవర్ధన్, శేఖర్ హైమత్ అక్షయ్ మరియు తదితరులు యువకులు, విద్యార్థులు భారీగా ర్యాలీగా వెళ్లి పాల్గొనడం జరిగింది.

## బండి, ఈటెల మధ్య సయోధ్య రంగంలోకి దిగిన అధిష్టానం

**హైదరబాద్:** తెలంగాణలో అధికారంలోకి రావాలని చాలా కృతనిశ్చయంతో ఉన్న బీజేపీ దిద్దుబాటు చర్యలకు దిగింది. ఇప్పటికే వేరే పార్టీల నుంచి నేతలను ఆహ్వానించాలని చెప్పిన హైకమాండ్, నేతల మధ్య విభేదాలపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా సీనియర్ నేతలు ఎవరికి వారుగా ఉంటున్న తీరుపై అసహనంతో ఉంది. అందుకే వారిని ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ముఖ్యంగా బీసీ వర్గానికి చెందిన ఈటల రాజేందర్, బండి సంజయ్ మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించాలని చూస్తోంది. అందుకు పార్టీ దూగా ఉన్న అభయ్ పాటిల్ జోక్యం చేసుకున్నారు. ఇద్దరి నేతలతో మీటింగ్ ఏర్పాటు చేసినట్టు సమాచారం. దీనికి సీనియర్ నేత, ఎంపీ లక్ష్మణ్ నివాసం వేదిక అయ్యిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో అధికారంలోకి రావాలని టార్గెట్ ఫిక్స్ చేసుకున్న బీజేపీ ఆ దిశగానే వ్యూహాలను రచిస్తోంది.

# మహిళల మద్దతుతోనే ప్రజా ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

పారిశ్రామికవేత్తలు భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళల మద్దతుతోనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. మహిళా స్వయం సహాయక బృందాలను బలోపేతం చేసేందుకు 22 జిల్లా కేంద్రాల్లో త్వరలోనే ఇందిరా మహిళా శక్తి భవనాలను ప్రారంభించనున్నట్లు సీఎం చెప్పారు. ఇందిరా మహిళా శక్తి భవనాలను శిక్షణ, మార్కెటింగ్, వ్యాపారానికి కేంద్రంగా పనిచేసేలా కార్పొరేట్ హంగులతో నిర్మిస్తున్నామన్నారు. శిల్పారామం వద్ద సుమారు వెయ్యి కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని ఇందిరా మహిళా శక్తి బజార్ నిర్వహించడానికి కేటాయించామని, అక్కడ 150కి పైగా దుకాణాలు విజయవంతంగా నడుస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

### ఫార్చ్యూన్-500 తీసుకురావాలన్నదే లక్ష్యం

ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్-500 కంపెనీలను తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్న రేవంత్ రెడ్డి అందులో మహిళా పారిశ్రామికవేత్తల పాత్ర కీలకం కానుందన్నారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలోని ఇండస్ట్రియల్ పార్క్ విజయవంతమైనందున, మరొక ఇండస్ట్రియల్ పార్క్?ను మహిళా సాధికారత కోసం అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదిగిన దేశాల్లోనే ఆర్థిక వృద్ధి, జీవన ప్రమాణాలు మెరుగ్గా ఉంటాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



రాష్ట్రంలో మహిళ పొదుపు సంఘాలు సరికొత్త విప్లవాన్ని సృష్టిస్తున్నాయన్న రేవంత్ రెడ్డి, సుమారు 67 లక్షల సంఘాలున్నాయని వాటికి రూ.16 వేల కోట్ల రుణాలు అందాయని చెప్పారు. తెలంగాణ మహిళలు పెట్రోల్ బంకులను కూడా నిర్వహిస్తూ, కార్పొరేట్ దిగ్గజాలతో పోటీ పడుతున్నారని చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాల కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రభుత్వం రూ.11 వేల కోట్లు చెల్లించినట్లు తెలిపారు. మహిళలు బస్సుల్లో ఉచిత ప్రయాణాలు చేయడమే కాదని, ఆర్టీసీకి వెయ్యి బస్సులకు యజమానులై అద్దెకు నడిపిస్తున్నారన్నారు.

### మహిళా సంఘాలకు ప్రోత్సాహం

మహిళా సంఘాల ఆధ్వర్యంలో వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 27వేల ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను మహిళా బృందాలకు అప్పగించినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 27 లక్షల 50 వేల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతల యూనిఫారాలు కుట్టే బాధ్యతను ఎస్?హెచ్?జీ బృందాలకు అప్పగించి, ఒక్కో యూనిఫారానికి 75 రూపాయల చొప్పున చెల్లిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల కోసం 8 వేల ఇందిరా స్త్రీ శక్తి భవనాలకు శంకుస్థాపన చేశామన్నారు. మహిళా సంఘాల ఉత్పత్తులను అమెజాన్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా విక్రయించే దిశగా పనిచేస్తున్నామని సీఎం వివరించారు.

### వ్యాపారాల్లో రాణిస్తున్న వారికి అవార్డులివ్వాలి

వ్యాపారాల్లో రాణిస్తున్న మహిళా సంఘాలకు ఫిక్కీ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా అవార్డులు ఇచ్చి గౌరవించుకునే ఆనవాయితీ తీసుకురావాలని సీఎం సూచించారు. వికసిత్ భారత్- 2047 లక్ష్యమైన 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలో రెండున్నర శాతం జనాభా ఉన్న తెలంగాణ, దేశ జీడీపీ లో తన వాటాను 5 శాతం నుండి 10శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుందని రేవంత్ రెడ్డి తెలిపారు. 2034 కల్లా 1 ట్రిలియన్, 2047 కల్లా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం వివరించారు. ఈ దేశానికి మహిళలను అత్యంత ఉన్నత స్థానాల్లో ప్రోత్సహించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని, రాష్ట్రపతి, ముఖ్యమంత్రులు, జడ్జిలు, గవర్నర్?లుగా మహిళలను కాంగ్రెస్ ప్రోత్సహించిందన్నారు.

# సూపర్ ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సన్నద్ధం

-మొదటిపేజీ తరువాయి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ, తెలంగాణలో వాతావరణ మార్పుల ప్రభావం ఇప్పటికే స్పష్టంగా కనిపిస్తోందన్నారు. గతంలో నమోదైన వర్షపాతం నమూనాల ఆధారంగా ఇకపై జలవనరుల ప్రణాళికలు రూపొందించడం సాధ్యం కాదని, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నీటి నిర్వహణలో కొత్త వ్యూహాలను అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండున్నర సంవత్సరాల పాటు రాష్ట్రానికి అనుకూలమైన వర్షపాతం నమోదై రిజర్వాయర్లు సమృద్ధిగా నిండాయని, సాగు, తాగునీటి అవసరాలు సాఫీగా నెరవేరాయని తెలిపారు. అయితే ప్రస్తుత వర్షాకాలంలో వర్షాభావ పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేవని పేర్కొన్నారు. నిపుణులు సూచిస్తున్న "సూపర్ ఎల్ నినో" పరిస్థితులను ప్రభుత్వం అత్యంత గంభీరంగా పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. వర్షాభావ పరిస్థితులు ఎదురైనా ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

### ముందస్తు నీటి నిర్వహణపై దృష్టి

వర్షాభావం తీవ్రరూపం దాల్చిన తర్వాత స్పందించడం కాకుండా, ముందుగానే పరిస్థితులను అంచనా వేసి చర్యలు తీసుకునే విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తోందని మంత్రి తెలిపారు. నీటిపారుదల, వ్యవసాయం, తాగునీరు, పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో ప్రత్యామ్నాయ కార్యాచరణ



ప్రణాళికలను అమలు చేస్తున్నాయని చెప్పారు. రిజర్వాయర్ల నిర్వహణలో రియల్‌టైమ్ డేటా వినియోగం, శాస్త్రీయ నిర్ణయాలు, శాఖల మధ్య సమన్వయంతో ముందస్తు ప్రణాళికలను అమలు చేస్తున్నామని వెల్లడించారు.

### పాలనకు ఇదే అసలైన పరీక్ష

వాతావరణ మార్పుల వల్ల ఏర్పడుతున్న అనిశ్చిత పరిస్థితుల నుంచి రైతులను రక్షించగలగడమే ప్రభుత్వాల అసలైన పరీక్ష అని మంత్రి పేర్కొన్నారు. వాతావరణ మార్పులు జలవనరులపై ప్రభావం చూపుతాయా లేదా అన్నది ప్రశ్న కాదని, ఆ మార్పులకు అనుగుణంగా ప్రభుత్వ వ్యవస్థలు ఎంత వేగంగా మారుతున్నాయన్నదే అసలు సవాలని వ్యాఖ్యానించారు.

### తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు నీరే పునాది

నీటిని కేవలం పంపిణీ చేసే వనరుగా కాకుండా, ఆహార భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, రాష్ట్ర అభివృద్ధికి పునాదిగా చూడాలని మంత్రి ఉత్తమ్ అన్నారు. నీటి నిర్వహణలో లోపాలు ఏర్పడితే వ్యవసాయం, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి, పెట్టుబడులు, దీర్ఘకాలిక ఆర్థికాభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.

### హైదరాబాద్‌కు దీర్ఘకాలిక తాగునీటి భద్రత

హైదరాబాద్ నగరానికి గోదావరి, కృష్ణా నదుల నుంచి తాగునీటిని అందించే దీర్ఘకాలిక ప్రణాళికలను గత ప్రభుత్వాలు అమలు చేయగా, ప్రస్తుత ప్రభుత్వం వాటిని మరింత బలోపేతం చేస్తోందన్నారు. అయితే భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఒకప్పుడు 50 నుంచి 100 అడుగుల లోతులో లభించిన భూగర్భ జలం, ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో వెయ్యి అడుగుల లోతుకు చేరుకుందని చెప్పారు. వర్షపు నీటిని భూగర్భంలోకి చేరేలా భారీ స్థాయిలో రైన్‌వాటర్ హార్వెస్టింగ్‌ను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని మంత్రి తెలిపారు. పట్టణాల్లో పెరుగుతున్న కాంక్రీటీకరణ వల్ల భూగర్భ జలాల పునరుద్ధరణ తగ్గిపోవడంతో వర్షపు నీటి సంరక్షణ అత్యవసరమైందన్నారు. హైదరాబాద్‌లో చెరువులు, నీటి వనరులు, సహజ కాలువలను పరిరక్షించేందుకు ప్రత్యేకంగా హైడ్రా (న్ణ=ూా) వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. గతంలో జరిగిన ఆక్రమణల వల్ల నగరంలో వరద ముప్పు పెరిగిందని, ప్రస్తుతం చెరువుల పునరుద్ధరణ, ఆక్రమణల తొలగింపు, సహజ డ్రైనేజీ వ్యవస్థల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఆ జిల్లాకు బుల్లెట్ ట్రైన్ రానట్లేనా
# శివారు పల్లె వాసుల్లో గుబులు!

**వికారాబాద్ వాసుల ఆశలపై నీళ్లు**

**వారం రోజులుగా బుల్లెట్ రైలు మార్గంపై ప్రాథమిక కసరత్తు**

**జిల్లా వాసులు లోలోపల సంబురపడుతున్నా అధికారుల తీరు మరోలా**

వికారాబాద్ జిల్లా వాసుల ఆశలు ఆవిరయ్యేలా కనిపిస్తున్నాయి. బుల్లెట్ రైలు ఈ జిల్లా మీదుగా రావడం లేదన్న సంకేతాలు అందడంతో నిరాశే మిగుల్చుతుంది. మొయినాబాద్?, చేవెళ్ల, తాండూరు మీదుగా రైలు ముంబయి వెళ్తుందని మొదట ఊహాగానాలొచ్చాయి. కానీ తాజా ప్రతిపాదనలు చూస్తుంటే వారి ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. వారం రోజులుగా బుల్లెట్ రైలు మార్గంపై ప్రాథమిక కసరత్తు సాగుతోంది. మొయినాబాద్‌లో సర్వే పనులు ఊపందుకున్నాయి. హైదరాబాద్?లోని సర్వే ఆఫ్ ఇండియా ఇచ్చిన ఉపగ్రహ ఫొటో ఆధారంగా భూమి ఎత్తుపల్లాలను నిపుణులు అంచనా వేస్తున్నారు. గురువారం సాయంత్రానికి పెద్దమంగళారం వరకు పనులు పూర్తి చేశారు. అక్కడ తాత్కాలిక హద్దులు ఏర్పాటు చేస్తున్నారు. ఉత్తరాది నుంచి వచ్చిన ప్రత్యేక బృందం పనుల్లో నిమగ్నమైంది. బుల్లెట్? ట్రైన్? వస్తుందని వికారాబాద్? జిల్లా వాసులు లోలోపల సంబరపడుతున్నా, అధికారుల తీరు మరోలా ఉంది. భూ సేకరణకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. తాండూరు రెవెన్యూ అధికారులు సైతం ఇదే విషయం చెబుతున్నారు.

### ప్రతిపాదనలు మారాయా?

సర్వే పనులు చేస్తున్న ఓ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రైల్వేమార్గంపై నిర్ణయానికి రాలేదన్నారు. ప్రస్తుతం నిర్వహించే సర్వేలో కేవలం మొయినాబాద్? నుంచి ఓఆర్?ఆర్? మీదుగా ఫ్యూచర్? సిటీ వరకు మాత్రమే. అక్కడి నుంచి శంషాబాద్? తదితర ప్రాంతాలే ఉన్నాయని వికారాబాద్?, తాండూరు లేవన్నారు. దీనిపై ఇప్పుడే ఏమీ చెప్పలేమని స్పష్టం చేశారు.

### ఆ జిల్లా వారికి నిరాశేనా?

హైదరాబాద్ బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు మీదుగా రైళ్లు ముంబయికి వెళ్తున్నాయి. కొడంగల్?, వికారాబాద్?, తాండూరు వాసులు ఉపాధి కోసం వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. ఇక్కడ రోజూ 4 రైళ్లు నడుస్తున్నాయి. ఆదివారం, శుక్రవారం మినహా మిగతా రోజుల్లో ఒకటి అదనంగా నడుస్తోంది. వికారాబాద్ నుంచి వెళ్లేవారికి జనరల్ బోగీలో దాదాపు రూ.413-450, రిజర్వేషన్ కేటగిరీలో రూ.1200-2500 వరకు ఛార్జీలుంటాయి. వికారాబాద్ నుంచి ముంబయికి 10-15 గంటల సమయం పడుతుంది. చేవెళ్ల నుంచి పూడూరు వరకు తండాల వారు రైలు ఎక్కేందుకు వికారాబాద్‌కు, కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్, పరిగి వారు తాండూరుకు వెళ్లి ముంబయి చేరుకుంటారు. ఇక హైస్పీడ్? రైల్లో కేవలం మూడు గంటల్లో చేరుకునే వీలుండేది. ఆశలు తీరేలా లేవని అంటున్నారు.

### నాలుగు వరుసల్లో నిర్మాణం

ప్రస్తుతం మార్కింగ్ ఇస్తున్న బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని నాలుగు వరుసల్లో నిర్మించనున్నారని సమాచారం. ఇందుకోసం



సుమారుగా 300 అడుగుల వెడల్పుతో భూసేకరణ చేసే అవకాశం కనిపిస్తోంది. ఆయా మార్గాల్లో చిన్న, సన్నకారు రైతుల భూములే ఉండటం గమనార్హం. ఒకవేళ ఇదే కార్యరూపం దాలిస్తే భూములు కోల్పోయే రైతులకు ఏమేర పరిహారం అందుతుందన్న దానిపై స్పష్టత లేదు. రెవెన్యూ అధికారులకు సైతం ఈ విషయంలో స్పష్టత లేదు. బుల్లెట్? ట్రైన్? మార్గానికి ఇరువైపులా సర్వీసు దారులను కూడా అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉంది. శంషాబాద్? మండలం కేబీదొడ్డి గ్రామం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉంది.

### 10 రోజులుగా మార్కింగ్ వేస్తున్న రైల్వే యంత్రాంగం

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతున్న 7 బుల్లెట్ రైళ్లలో తెలంగాణకు మూడు రూట్లు ఏర్పాటవుతున్నాయి. ఇందులో భాగంగానే శంషాబాద్?-ముంబయి, హైదరాబాద్ -అమరావతి-చెన్నై, హైదరాబాద్?-బెంగళూరు కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. ఇందులో ముంబయి మార్గానికి సంబంధించి బహదూర్?గూడ వద్ద మొదలై మొయినాబాద్?, చేవెళ్ల, వికారాబాద్? మీదుగా కారిడార్‌ను నిర్మించనున్నారు. పదిరోజులుగా దీనికి సంబంధించి రైల్వే యంత్రాంగం మార్కింగ్‌లు వేస్తున్నారు. శంషాబాద్ మండలంలోని చౌదరిగూడ, సుల్తాన్‌పల్లి, కేబీదొడ్డి గ్రామాలతో పాటు మొయినాబాద్ మండలంలోని అమ్డాపూర్, సురంగల్, కేతిరెడ్డిపల్లి కూడళ్లల్లో మార్కింగ్‌లు వేశారు. ఎలాంటి వంకరలు లేకుండా ప్రతి 5కి.మీ ఒక చోట మార్కింగ్? వేస్తున్నారు. ఈ మార్కింగ్?లు పచ్చటి పంట పొలాల మధ్య నుంచే వస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నేను ఉన్నంతవరకు మరోసారి మీ సర్కారును రానివ్వను

-మొదటిపేజీ తరువాయి

మందికి ఉద్యోగ నియామక పత్రాలిచ్చామని సీఎం వెల్లడించారు. అందెశ్రీ తనకు ఆత్మ బంధువన్న సీఎం రేవంత్ రెడ్డి, అందెశ్రీ జయంతి సందర్భంగా ఆయన స్మృతి వనానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. తెలంగాణ సమాజానికి ప్రముఖ కవిగా, గాయకుడిగా అందెశ్రీ సుపరిచితులని, అందెశ్రీ జయంతి కార్యక్రమానికి వారి కుటుంబసభ్యులను ఆహ్వానించామని అన్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. అందెశ్రీ సమాధి వద్ద సీఎం, మంత్రులు నివాళులర్పించారు.

"కేసీఆర్ 1000 ఎకరాల్లో, కేటీఆర్ 100 ఎకరాల్లో, హరీశ్‌రావు 50 ఎకరాల్లో కవిత 25 ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు. నిజాంరాజును మించిన ధనవంతులుగా మీరు ఎలా మారారు?. కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు అప్పుడే క్షమించారని అనుకుంటున్నారా?. నేను ఉన్నంతవరకు మరోసారి మీ సర్కారును రానివ్వను. నిజాం వారసులకే ఇప్పుడు దిక్కులేదు. ఇక నీ కుటుంబం ఎంత?. గుర్తుపెట్టుకోండి మీ కుటుంబం బిచ్చమెత్తుకుని బతకాల్సి వస్తుంది. చర్చకు రమ్మంటే రారు. ఇంట్లో పడుకుంటారు. తెలంగాణను దోచుకోవాలని చూస్తే అందెశ్రీ మళ్లీ పాటై పుడతాడు"

**అందెశ్రీని ఆనాటి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది**

అందెశ్రీ తెలంగాణ ఉద్యమకారుడిగా అందరికీ పరిచయమని, అందెశ్రీని తన కుటుంబసభ్యుడిగా, పెద్దన్నగా భావించానని సీఎం తెలిపారు. గడీల ముందు మోకరిల్లనని ధైర్యంగా చెప్పిన కవి అందెశ్రీ అని కొనియాడారు. అందెశ్రీ, గద్దరన్న లాంటి వారితో పెట్టుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయారని, అందెశ్రీ, గద్దర్‌ను అవమానించినప్పుడే దొరలను సాగనంపాలని జనం నిర్ణయించుకున్నారని అన్నారు. అందెశ్రీని ఆనాటి ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం చేసిందని, గద్దర్‌ను కూడా ప్రగతిభవన్ గేటు ముందు ఎర్రటి ఎండలో నిలబెట్టారని విమర్శించారు.

### ఆ కుటుంబాలను ఆదుకున్నాం

ప్రత్యేక తెలంగాణ సాధనకు ఎందరో ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఆ దొరలకు కనీసం చిన్న గీతైన పడిందా? ప్రాణత్యాగం చేసి తెలంగాణను తెచ్చిన వారి కుటుంబాలను ఆదుకున్నావా? అని నిలదీశారు. ఎందరు ఉద్యమకారులను గౌరవించామో లెక్క తీయలాని కోరారు. విప్లవాలకు అంకితం చేసిన 9 కుటుంబాలను గుర్తించి వారిని ఆదుకున్నామని హామీ ఇచ్చారు.

"16 ఏళ్ల తర్వాత మేం అధికారంలోకి వచ్చాక గ్రూప్-1 నిర్వహించాం. బీఆర్ఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తొలిఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలు ఇచ్చాం. తల్లిదండ్రుల సాక్షిగా 70 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలిచ్చాం"

## కాంగ్రెస్‌కు 'డెత్ డిక్లరేషన్' రాయాలి

-మొదటిపేజీ తరువాయి

కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రచారానికే పరిమితమైందని మండిపడ్డారు. సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ తలపెట్టిన 'యువ సంగ్రామ సభ'లో కేటీఆర్ మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ మోసం చేసిన సరూర్‌నగర్‌లోనే 'యువ సంగ్రామ సభ' నిర్వహించాం. 38 నెలల క్రితం కాంగ్రెస్ మాటలు నమ్మి యువత దగా పడింది. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయలేదు. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలు కాలేదు. అది చిత్తు కాగితంగా మారింది. ప్రభుత్వం 70 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు నిరూపిస్తే నేను శాశ్వతంగా రాజకీయాలు వదిలేస్తా. ఇదే నా సవాల్. వాస్తవానికి 10 వేల ఉద్యోగాలు కూడా కాంగ్రెస్ ఇవ్వలేదు. నిరుద్యోగుల సమస్యలు రాహుల్ గాంధీకి కనిపించడం లేదా?. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రచారానికే పరిమితమైంది. రేవంత్ ప్రభుత్వం క్రెడిట్ చోరీ రాజకీయాలు చేస్తోంది. గత ప్రభుత్వంలో చేపట్టిన కార్యక్రమాలకూ తమదే ఘనతగా చెప్పుకుంటున్నారు. నిరుద్యోగ భృతి, స్కూటీల పంపిణీ వంటి హామీలు అమలు కాకపోగా, లూటిఫికేషన్ మాత్రమే జరుగుతోందని ఎద్దేవా చేశారు. ఢిల్లీ నుంచి గాంధీలు, గాంధీ భవన్ నుంచి గాడ్సేలు వచ్చారు. రాష్ట్రంలో ఉన్మాద పర్వం నడుస్తోంది. పాత కేటుగాళ్ళు, కొత్త డూప్లికేట్ గాళ్ళు యువతను మోసం చేశారు. మోసం చేసిన వాళ్లను ఏమని అందాం. 60 ఏళ్ళు నెత్తురు రుచి మరిగిన కాంగ్రెస్ మాటలు నమ్మాం. అందరి కాళ్లు మొక్కి నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని కోరారు. రేవంత్ రెడ్డి భాషలో బెల్ట్ ట్రీట్మెంట్ ఇద్దామా? లాగులో తొండలు విడుద్దామా?. యువతతో పెట్టుకుంటే పుట్ట గతులు ఉండవు. కాంగ్రెస్ పార్టీకి డెత్ డిక్లరేషన్ రాయాలి. రాహుల్ గాంధీ జేబులు రేవంత్ రెడ్డి నింపుతున్నారు. అన్నదమ్ముళ్ల అల్మారాలు నింపుతున్నారు. తెలంగాణ విద్యార్థుల గుండెల్లో బుల్లెట్లు దింపింది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ రక్త పిశాచి. రక్తం పంట పొలాల్లో చల్లాలని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి ఓటుకు నోటు దొంగ. 50 లక్షలతో అడ్డంగా రేవంత్ రెడ్డి దొరికారు. క్రెడిట్ చోరీ చేయడానికి సిగ్గు అనిపించడం లేదా?. అబద్దాలు చెప్పడానికి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ వాళ్లకు ట్రైనింగ్ ఇవ్వాలి. ఓటుకు నోటు దొంగ కుర్చీలో కూర్చున్నారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్ వచ్చి బిస్కెట్లు తిని మనకు బిస్కెట్లు వేసి పోయారు' అంటూ సెటైర్లు వేశారు. ఉద్యోగాలు ఇవ్వాలని నిరసన తెలిపితే బూతులు తిడుతున్నారు. నిరుద్యోగులు ఉద్యోగాలు అడిగితే ఎండ్రిన్ తాగి చావమంటావా?. ఉద్యోగాలు ఎందుకు ఇ?వ్వరు.. మీ అయ్య జాగీరా?. ప్రజలు హామీలపై ప్రశ్నిస్తే హేళనగా మాట్లాడుతున్నారు. నమ్మించి మోసం చేయడంలో రేవంత్ పీహెచ్‌డీ చేశారు. తెలంగాణలో భూములు, బూడిద, ఇసుక లూటిఫికేషన్ జరుగుతోంది. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రపంచంలోనే అతి పెద్ద మోసం. బీఆర్ఎస్ కట్టిన ఫ్లైఓవర్లకు రేవంత్ సున్నాలు దిద్దుతున్నారు. మనం తెచ్చిన కంపెనీలకు రేవంత్ రిబ్బన్ కటింగ్ చేస్తున్నాడు. బడేభాయ్ రెండు కోట్లు, చోటా భాయ్ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. నేను రాజు నేను హిట్లర్ అంటూ బట్లర్ మాటలు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ అధికార పీఠం.. నిరుద్యోగులకు బలిపీఠం' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఆహార కల్తీపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
## అధికారులకు కీలక ఆదేశాలు

ఆహార, ఔషధాల కల్తీ నిరోధానికి కఠిన చట్టం రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, పాలు, ఆహార పదార్థాలు కల్తీమయం కావడంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార, ఔషధ కల్తీ నియంత్రణపై ఎంసీహెచ్‌ఆర్డీలో రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు పండ్లు త్వరగా మగ్గేందుకు విచ్చలవిడిగా రసాయనాలు వాడుతుండడంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు.

### ఆహార పదార్థాల కల్తీపై సీఎం సమీక్ష

ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా వాడటంతో పంట ఉత్పత్తుల్లోనూ రసాయన అవశేషాలు బయటపడి దిగుమతి చేసుకోవడానికి విదేశాలు నిరాకరిస్తున్న విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. మార్కెట్?లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో భారీ ధరలతో అమ్ముతున్నారని, అయితే అవి సేంద్రియ ఉత్పత్తులేనని నిర్ధారించేందుకు సరైన వ్యవస్థలు లేవన్నారు. ఈ నేపథ్యంలో కల్తీల నిరోధానికి సమగ్ర చట్టాలు ఉన్న దేశాలకు వెళ్లి అక్కడి విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారుల సీఎం ఆదేశించారు. బిల్లు రూపొందించి శాసనసభలో సమగ్రంగా చర్చించడంతో పాటు ప్రజల అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆహార కల్తీకి సంబంధించి సమాచార సేకరణకు విజిల్ బ్లోయర్లను నియమించాలని, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. కల్తీల నిరోధానికి సంబంధించి ముందుగా క్యూర్ ప్రాంతాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టులో వచ్చే లోటుపాట్ల ఆధారంగా ముందుకు సాగాలన్నారు. సమావేశంలో సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ సి.వి.ఆనంద్, సీఎం సలహాదారు రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఎన్.శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హెచ్?ఫాస్ట్ దాడులు : కొంతమంది అక్రమార్కులు ఆహార పదార్థాలను యథేచ్ఛగా కల్తీ చేస్తే సమాజంపై నిశ్శబ్ద దాడికి దిగుతున్నారు. రసాయనాలు, నాణ్యత లేని కల్తీ ఆహారపదార్థాలతో జనం ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. కల్తీ ఆహారంపై ఉక్కుపాదం మోపాలన్న ప్రభుత్వ ఆదేశాలతో హెచ్?ఫాస్ట్ చర్యలు చేపట్టింది.



## 72వ జాతీయ చలన చిత్ర పురస్కారాలు..
# ఉత్తమ తెలుగు చిత్రంగా కమిటీ కుర్రోళ్లు

కేంద్రం 72వ జాతీయ చలన చిత్ర పురస్కారాలను ప్రకటించింది. 2024 సంవత్సరానికిగాను కేంద్రం ఈ పురస్కారాలను ప్రకటించింది. ఉత్తమ తెలుగు సినిమాగా 'కమిటీ కుర్రోళ్లు' నిలిచింది. ఉత్తమ తమిళ సినిమాగా 'రాయన్' నిలువగా.. ఉత్తమ మలయాళ చిత్రం- ఫెమినిస్ట్ ఫాతిమా, ఉత్తమ హిందీ చిత్రం శ్రీకాంత్. ఉత్తమ కన్నడ చిత్రం మిథ్య అవార్డులు గెలుచుకున్నాయి.
తెలుగు సినిమాలకు 9 జాతీయ అవార్డులు దక్కాయి.
తెలుగు సినిమాలు గెలుచుకున్న అవార్డులు..
ఉత్తమ తెలుగు చిత్రం-'కమిటీ కుర్రోళ్లు'
బెస్ట్ మేకప్ ఆర్టిస్ట్-పీ. రవికుమార్ (కమిటీ కుర్రోళ్లు)
ఉత్తమ సంగీత దర్శకుడు- జీవీ ప్రకాశ్ కుమార్ (అమరన్) ,
ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్స్ దీపాలి నూర్, శీతల్ శర్మ (పుష్ప 2),
ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్- సుకుమార్ (పుష్ప 2),
ఉత్తమ ప్రొడక్షన్ డిజైనర్-జతిన్ జానీ చౌద (కల్కి),
ఉత్తమ స్క్రీన్ ప్లే, డైలాగ్ రైటర్ -- వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్),
బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్- పోతుల అరుణ్ దేవ్ (35 మార్కులు చిన్న కథ కాదు)
ఉత్తమ బాలల చిత్రం- (35 చిన్న కథ కాదు)

# పెద్ది తర్వాత కొత్త సినిమాకు జాన్వీకపూర్ గ్రీన్ సిగ్నల్.. !




దేవర సినిమాతో టాలీవుడ్‌కు గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది బాలీవుడ్ భామ జాన్వీకపూర్. ఈ చిత్రం జాన్వీకపూర్ కు ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. రీసెంట్‌గా రాంచరణ్‌తో కలిసి నటించిన పెద్ది బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ మూవీ కూడా జాన్వీకపూర్‌కు అంతగా కలిసి రాలేదు. పెద్దిలో జాన్వీకపూర్‌కు సంబంధించిన కొన్ని సన్నివేశాలపై తీవ్రస్థాయిలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. భవిష్యత్‌లో ఇలాంటి పాత్రలు చేయొద్దంటూ పలువురు నెటిజన్లు జాన్వీకపూర్‌కు సూచించారు. అయితే జాన్వీకపూర్ నెక్స్ట్ ఎలాంటి ప్రాజెక్టు చేయబోతుందా..? అని ఆసక్తిగా చర్చించుకుంటున్నఅభిమానులు, మూవీ లవర్స్ కోసం క్రేజీ న్యూస్ నెట్టింట వైరల్ అవుతోంది. ఝుమ్రుశ్రీఖుట్ ఫేం ఉమేశ్ బిస్ట్ డైరెక్టర్‌తో కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది జాన్వీకపూర్. బాలాజీ మోషన్ పిక్చర్స్, సిఖ్య ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై ఏక్తాకపూర్, గునీత్ మోంగా ఈ సినిమాను తెరకెక్కించనున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ వచ్చే అక్టోబర్-నవంబర్‌లో సెట్స్‌పైకి వెళ్లనుంది. వెబ్ షోలను డైరెక్ట్ చేశాడు. మరి ఉమేశ్ బిస్ట్ జాన్వీకపూర్ కోసం ఎలాంటి పాత్రను డిజైన్ చేశాడు. ఈ సినిమాతో అయినా జాన్వీకపూర్‌కు బ్రేక్ వస్తుందా..? అనేది తెలియాల్సి ఉంది.



## రాంచరణ్ ఫ్యాన్స్‌కు అదిరిపోయే న్యూస్.. సుకుమార్ 'ఆర్‌సీ 17' లాంచింగ్ టైం ఫిక్స్..!

ఈ ఏడాది పెద్ది సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్నాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ఈ గ్లోబల్ స్టార్ సుకుమార్‌తో చేసిన రంగస్థలం బాక్సాఫీస్‌ను షేక్ చేసిందని తెలిసిందే. ఈ ఇద్దరి క్రేజీ కాంబోలో మరోసారి ఆర్‌సీ 17 సందడి చేసేందుకు రెడీ అవుతోంది. మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఆర్‌సీ17 మూవీ ఫైనల్ స్క్రిప్ట్ పూర్తయింది. మేకర్స్ త్వరలోనే గ్రాండ్‌గా ఈ సినిమాను షురూ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. అన్నీ అనుకున్నట్టు కుదిరితే వచ్చే సెప్టెంబర్‌లోనే సినిమా లాంచ్ కానుందట. అంతేకాదు నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. రంగస్థలం తర్వాత సుకుమార్-రాంచరణ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.వీశీజఱవం ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే మేకర్స్ క్లారిటీ ఇవ్వనున్నారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని వార్తలు రాగా.. మరోవైపు ధురంధర్ శశ్వత్ సచ్‌దేవ్ పేరు కూడా తెరపైకి వచ్చింది. రాంచరణ్ నిర్మాతగా నిఖిల్ హీరోగా నటిస్తోన్న ఇండియా హౌస్ చిత్రానికి కూడా శశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందిస్తున్నాడు. మరి దీనిపై రాంచరణ్-సుకుమార్ టీం నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.




# పొలిమేర 3లో యాక్షన్ కింగ్ అర్జున్?




టాలీవుడ్‌లో సూపర్ క్రేజ్ సంపాదించిన పాపులర్ థ్రిల్లర్ ఫ్రాంచైజీల్లో టాప్‌లో ఉంటుంది మా ఊరి పొలిమేర. సత్యం రాజేశ్ కామాక్షి భాస్కర్ల, బాలాదిత్య లీడ్ రోల్స్‌లో నటించిన ఫస్ట్ పార్ట్ కోవిడ్ టైంలో డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ఎంట్రీ ఇచ్చి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఆ తర్వాత సీక్వెల్ మా ఊరి పొలిమేర 2 థియేటర్లలో విడుదలైన బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకత్వం వహించిన ఈ ఫ్రాంచైజీలో మూడో పార్టు పొలిమేర 3 కూడా అధికారికంగా ప్రకటించారని తెలిసిందే. పొలిమేర 3కు సంబంధించిన ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఇందులో తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న యాక్షన్ కింగ్ అర్జున్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే అర్జున్‌ను డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది సస్పెన్స్ క్రియేట్ చేస్తూ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేస్తోంది. ఇప్పటికే పొలిమేర 3అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచేస్తున్నారు మేకర్స్. పొలిమేర 2ను పంపిణీ చేసిన వంశీ నందిపాటి భోగేంద్ర గుప్తాతో కలిసి పొలిమేర 3 నిర్మిస్తున్నారు. భోగేంద్ర గుప్తా ఫస్ట్ పార్టుకు నిర్మాతగా వ్యవహరించగా.. పొలిమేర 3కి భోగేంద్ర గుప్తా సహ నిర్మాతగా వ్యహరిస్తున్నారు. ఈ చిత్రంలో గెటప్ శీను, రాకేందు మౌళి, సాహిత్య దాసరి, రవివర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే ఫస్ట్ పార్టు, సెకండ్ పార్టు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచాయి. మరి ఇదే జోనర్‌లో కొనసాగింపుగా వస్తోన్న త్రీక్వెల్ ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందనేది చూడాలి.

## కెమికల్ కాదది విషం.. భయపెట్టేలా ట్రైలర్



ఒకప్పటితో పోలిస్తే మనం తినే తిండి, తాగే నీరు, పీల్చే గాలి ప్రతిదీ కల్తీ అయిపోయింది. కాదు కాదు కొందరు వ్యాపారాలు చేసేస్తున్నారు. దీని వల్ల యువతరం, చిన్న పిల్లలు.. క్యాన్సర్ లాంటి ప్రాణాంతక రోగాల బారిన పడుతున్నారు. ఈ సంగతులన్నీ జనాలకు తెలుసు. రోజూ పేపర్, టీవీ, సోషల్ మీడియాలో చూస్తూనే ఉంటారు. అలాంటి కాన్సెప్ట్‌తో తీసిన సినిమా 'ద ఇండియా స్టోరీ'. కాజల్ అగర్వాల్, శ్రేయస్ తల్పడే ప్రధాన పాత్రలు పోషించారు. వచ్చే శు క్రవారం(జూలై 24) మూవీ థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. దేశ సరిహద్దుల్లో సైనికుడిగా పనిచేసిన ఓ వ్యక్తి ఏడేళ్ల కూతురు క్యాన్సర్‌తో చనిపోతుంది. అయితే తన కుమార్తెని అన్యాయంగా చంపేశారని చెప్పి సదరు తండ్రి.. న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాడు. ఓ లాయర్‌తో కలిసి క్రిమి సంహారకాలు తయారు చేసే కంపెనీలు, కల్తీ చేసే సంస్థలపై పోరాటానికి దిగుతాడు. ఈ ప్రయాణంలో ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నాడు? ఓ మహిళా లాయర్‌తో కలిసి ఏం చేశాడు? రైతులు వీళ్లిద్దరిపై ఎందుకు తిరగబడ్డారు? అనేదే స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్ అయితే బాగానే ఉంది. ఇందులో చూపించినవన్నీ చేదు నిజాలే. జనాలకు కూడా ఇలాంటి కల్తీ, క్రిమి సంహారక మందుల గురించి తెలుసు. అయినా సరే వేరే ఆప్షన్ లేకపోవడంతో ఇవి తింటున్న పరిస్థితి. ఇవి కాకుండా మూవీలో ఇంకేం చూపిస్తారో చూడాలి? ఈ మూవీ హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లోనూ రిలీజ్ కానుంది. ప్రస్తుతానికైతే ఈ చిత్రంపై ఏ మాత్రం బజ్ లేదు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223